Regd. No. H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 5-5-1978

hmt

PHONE 1345

నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు

ఫ్యాక్టరీవారిచే అనుమతి పొందిన

ఏకైక ఏజన్సీ

మదీనా వాచ్ కంపెని

ట్రంకురోడ్డు - నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 18




DONT USE YOUR BRAIN USE OURS!

omron 8A

Available at

Rs.199/-

A.B. TELEVISION NELLORE.

# ముఠారాజకీయాలకు నాంది-జనార్ధనరెడ్డికి పరాకు!

ఇందిరా కాంగ్రెస్‌లో సంజీవరెడ్డి వగైరాల ప్రవేశం

శ్రీ ఆనం సంజీవరెడ్డి కామాక్షయ్య గారితోపోయి ఇందిరా కాంగ్రెస్ ప్రవేశానికి ముఖ్యమంత్రికి దరఖాస్తు అందజేశారని గతవారమే చెప్పాము. వెనకూరు గోపాల కృష్ణారెడ్డి, గునుపాటి రామచంద్రారెడ్డి గారలు కూడా సంజీవరెడ్డితోటి దరఖాస్తులు ఇచ్చుకోవలసిందని, కాని వాళ్ళు వేసవని మీద పోయివచ్చేసరికి ముఖ్యమంత్రి పేరాక కార్యక్రమానికి వెళ్ళిపోయారని తెలిసింది. అంటే సంజీవరెడ్డి ట్రైంకు స్టేషనుకు పోయాడు, రైలు దొరికింది; గోపాలకృష్ణా రెడ్డి, రామచంద్రారెడ్డి లేట్‌గా పోయారు, రైలు తప్పిపోయింది. ఏతే అయినకాన్ని, వీళ్ళుగాని గమ్యస్థానం ఒకేసారి చేరగల రనిపిస్తుంది.

తాను ఇందిరా కాంగ్రెస్‌లో చేరినట్లు, కాంగ్రెస్‌కు రాజీనామాపత్రాన్ని వెంగళ రావుగారికి పంపినట్లు సంజీవరెడ్డిగారు చెప్పారు. కాంగ్రెస్‌పార్టీలు సమైక్యత కను చూపుమేరలో లేవని, పైగా కాంగ్రెసు జనతాపార్టీకి సన్నిహితమవుతున్నదా అని పించిందని, ఇక కాంగ్రెసునాయకుల వ్యక్తి గతంగా ఎవరికివారు దేశంతప్ప గత్యం తరంలేదనే నిర్ణయానికివచ్చి తాను ఇందిరా కాంగ్రెసులో చేరానని సంజీవరెడ్డి వివరించారు.

సంజీవరెడ్డి అభిప్రాయం వినడానికైరా సమాధానపూర్వకంగా వుంది. మేగోరె, గురాకెలనుండి ఇటువంటి రాజకీయవాదన వినబడదుగదా!

వీళ్ళుగాని, మరెవ్వరుగాని ఇందిరా కాంగ్రెస్‌లో ప్రవేశించడాన్ని ఆక్షేపిం చడం, విమర్శించడం అనవసరం; ఆటోక కంకతోచ. రాజకీయ నాయకుల చర్యల

## మా రాజకీయ పరిశీలకుడు

మీద తీర్పు చెప్పడానికి, చేయూతనివ్వ డానికి శిక్షించడానికి ప్రజలున్నారు; మధ్యలో మనకెందుకు?

ఈ ఇద్దరిలో కూడా సంజీవరెడ్డి ఇందిరా కాంగ్రెస్‌ను వదలవలసినవాడుకాడు. క్రమ లకు లోనైనాడు, తప్పు అంటనా వేసు కున్నాడు, కాళ్ళావిక్రోధేశాన్నిపొందాడు, పొరపాటు చేద్దాడు; తన తప్పులను సవరించుకోడానికి సంజీవరెడ్డికి రెండు నెలలు పట్టింది. మేగోరె, గురాకెలు స్వభావరీత్యా ఇందిరా కాంగ్రెసీయులుకాక పోయినా, గాలి ఇంత వాటమని తెలిసి వుంటే, లేదా అవధూత పొదెరోలకూడా రాకుండా పోతుందని వూహించివుంటే వారూపొరపాటుపడివుండరు. సంజీవరెడ్డి వలెనే వారూ వెంగళరావు కల్పించిన భ్రమలకు లోనైనారు, వెల్లిపద్దారు.

రెండువారాలక్రితం చెప్పాము-సంజీవ రెడ్డి కామాక్షయ్య లోక్‌సభ సభ్యత్వాన్ని అడ్డం పెట్టుకుని, ఢిల్లీస్థాయిలో 'యస్'అని పించుకొని, దెబ్బగా ఇందిరా కాంగ్రెస్‌లో చేరపోతారని! అట్లానేజరిగింది. అక్కడ ఇందిరాగాంధీగాని, ఆపార్టీ నాయకులుకు గాని కావలసింది, ముఖ్యమైంది లోక్ సభలో బలాన్ని సంఖ్యాత్మకంగా పెంచు కోవడం; ఇక్కడ మంచిచెడ్డలు, సాధక బాధకాలు, కార్యకర్తల అభిప్రాయాలు అభిమతాలుకాదు: అందువల్లనే సంజీవరెడ్డి ప్రవేశం నిరాటంకంగా జరిగిపోయింది.

ఇక ఈ ప్రవేశాల మీమాంసను వది లేద్దాం; సిరా, శ్రమ, కాగితం దండగ! వీరి ప్రవేశాలవల్ల జిల్లారాజకీయాలలో రాబోయే వరిణామమేమిటి అనేదే ముఖ్యం. ఒక్కమాటలో, వీరిప్రవేశం ముఠారాజ కీయాలకు, పోరాటాలకు నాంది అని చెప్పాలి! మంత్రి అయిన జనార్దనరెడ్డికి పార్టీలో బలమైన ప్రత్యర్థివర్గం ఏర్పడిం దని చెప్పాలి!

పార్టీలో అంతే, శాసనసభ్యుల్లోఅని మా వుద్దేశం కాదు. ప్రస్తుతానికి ఇందిరా కాంగ్రెసు శాసనసభ్యుల్లో జనార్దనరెడ్డికి ఒకరు బద్ధవిరోధి; ఇంకొకరు నమ్మకంలేని అనుకూలుడు. ఎక్కువమంది నికరంగా జనార్దనరెడ్డి మిత్రులు. రాజకీయాల్లో శాశ్వత మిత్ర త్వాలు, శత్రుత్వాలు లేవంటారు కాబట్టి. అధికారంలో వున్నవారు సులభంగా అసం తృప్తికి ఆపోహకు గురిఅయ్యే అవకాశాలు ఎక్కువకాబట్టి, జనార్దనరెడ్డి పరాకు చిత్త గించకుండా వుండాలని సంజీవరెడ్డి వగై రాల ప్రవేశం గట్టి హెచ్చరిక చేస్తున్నది!

వీళ్ళ ప్రవేశంతో జిల్లారాజకీయాల్లో ముఠాలపునర్వ్యవస్థీకరణ జరగవచ్చు. ఎవరు ఎటు అనేది వూహాకు కొద్దిగా అందినా, దానిగూర్చి ఇప్పుడు చర్చించడం తొందర పాటేకాదు; అనుచితము, అప్రస్తుతము అసందర్భమూకూడా అవుతుంది!


* * *

నెల్లూరులోపుట్టే పుకార్లకు, వ్యాపించే వసంతులకు కర్త కర్మ క్రియ ముఖ్యమైనవి వుండవు! ఎద్దు ఈనిందంటే గాటకట్టేయు మన్నట్లు. ఎంత ఆధారంలేని అసంబద్ధ మైన వార్తవిన్నా నమ్మడం, దాన్ని వ్యాప్తి చేయడం ప్రజలకూ అలవాటైపోయింది!

జనార్దనరెడ్డి మంత్రి అయినతర్వాత ఎవరో మేధావి ఒకకథ అల్లాడు. జనార్దన రెడ్డి ఆర్నెల్లలోపల ఏదో ఒక సభకు ఎన్నిక కావాల కాబట్టి క్యాబినెట్ హోదా గల మంత్రి కౌన్సిల్‌కు కాకుండా శాసన సభకు ఎన్నిక కమ్మని కోరబడుతాడు కాబట్టి, జిల్లాలోని ఏదో ఒక నియోజక వర్గం నుండి నిలబడాలి. ఈ మూలసిద్ధాం తాన్ని ఆధారం చేసికొని ఒక వూహా

—తరువ 7 వ పేజీలో

మా ఆప్తమిత్రుడు, స్నేహం విలువనెరిగిన సౌజన్యశీలి, సంపదతో సంస్కారం పెంపొందించు కొన్న సహృదయుడు.



శ్రీ సిద్దారెడ్డి జనార్ధనరెడ్డి

(కోట - నెల్లూరు జిల్లా)

మేనేజింగ్ డైరెక్టరు

పల్లవ గ్రెనైట్ ఇండస్ట్రీస్, చోళగ్రెనైట్ ఇండస్ట్రీస్,

చేరగ్రెనైట్స్, జెనరల్ ఎక్స్‌పోర్ట్స్ కార్పొరేషన్, మద్రాసు.

ఈ నెల 1 తేది సింగపూర్, థయాన్, బాంగ్‌కాక్, హాంకాంగ్, జపాన్ వగైరా దేశాలలో మూడు వారాలు పర్యటించడానికి బయల్దేరి వెళ్ళారు.

వారికివే మా శుభాకాంక్షలు

కె. వి. కృష్ణారెడ్డి
హోటల్ మంజు (ఎ. సి.)
నెల్లూరు.

కె. వి. రమణారెడ్డి
హోటల్ ఆర్. ఆర్. - బెంగుళూరు

కేతిరెడ్డి ఆదిశేషారెడ్డి
పార్లపల్లి

పి. వెంకటసుబ్బయ్య
పరమేశ్వరి రైస్ మిల్లు
నెల్లూరు

జి. గోపాలరెడ్డి
శ్రీ ద్వారక లాడ్జి
మద్రాసు

Join At Once! Good Opportunity!

FOR PARENTS TO EDUCATE THEIR CHILDREN

We are happy to announce the opening of our English Medium School

"VIDYA NIKETAN"

AT

Andhra Kesari Nagar. Nellore-4.

FROM JUNE 1978

Admissions start from 12th May '78 at 8-30 a m. in the School premises

Coaching by Experienced Teachers

Hostel facilities available.

For other details-
K. HARINARAYANA REDDY,
Correspondent.

